విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఉగాదికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో గృహనిర్మాణ ప్రగతికి సంబంధించి రూఫ్ లెవల్ ఉగాది నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి గృహనిర్మాణం తదితర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణం వేగవంతం చేయలన్నారు. బిలో బేస్మెంట్ లెవల్ స్థాయిలో ఉన్న గృహాలన్ని బేస్మెంట్ లెవల్ ఆపై స్థాయికి తీసుకువెళ్లాలన్నారు. అదే విధంగా రూఫ్ లెవల్ ఆపై స్థాయిలో ఉన్న 16 వేలకు పైగా ఉన్న ఇళ్లు వచ్చే ఉగాది మార్చి 22లోగా నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకొని దీనిపై దృష్టి సారించాలన్నారు. ఫిబ్రవరి నుండి మే నెలకు ఇళ్లనిర్మాణానికి అనుకూల సమయమని కావున నిర్దేశించిన లక్ష్యాలు సాధించుటకు గృహ నిర్మాణ ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల స్థాయి వరకు అధికారులు కృషి చేయలన్నారు. సోమవారం ఎంపిడీవోలు, తహసిల్దార్లు, పిఆర్ ఏఈలతో సమావేశం నిర్వహించి లే అవుట్ సమస్యలపై సమీక్షిస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ మాట్లాడుతూ స్థానిక కరగ్రహారం లేఅవుట్లో గృహాలు కట్టుకోడానికి నీటి సౌకర్యం కల్పించి మెటీరియల్ అందజేస్తున్నప్పటికీ, స్వయం సహాయ సంఘాల సభ్యులకు 35 వరకు రుణాలు ఇప్పిస్తున్నప్పటికీ గృహనిర్మాణాలు ప్రారంభించక పోవడంతో జేసీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ గృహనిర్మాణాలు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఈ-క్రాప్ బుకింగ్ నూరు శాతం పూర్తి చేయలన్నారు. 2 రోజుల్లో ఈ కేవైసి 50 శాతం పైగా పూర్తి చేయాలని జెసి అధికారులను ఆదేశించారు. డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి ఇన్చార్జి జి.వి. సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయాధికారి మనోహ రరావు, ఆర్డివో ఐ. కిషోర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు జగనన్న విదేశీ విద్యాదీవెన

జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం అర్హులైన వారందరూ అంది పుచ్చుకోవచ్చని కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకాన్ని లాంఛనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. కృష్ణా జిల్లా కలెక్టరేట్ వి సి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విదేశీ సంస్థలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను పూర్తి చేయడానికి ఇష్టపడే విద్యార్థుల ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాలలో నాలుగు సమాన వాయిదాల రూపంలో రీయింబర్స్ చేస్తుందని,కృష్ణాజిల్లాలో 12 మంది విద్యార్థులకు ఒక కోటి 11 లక్షల 84 వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జమలమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిక అధికారిణి కె. సరస్వతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం. ఫణి ధూర్జటి, బీసీ వెల్ఫేర్ డిడి లక్ష్మీ దుర్గా తదితరులు పాల్గొన్నారు.

మోదుమూడి లలితాదేవి 25వ వర్ధంతి సభ రేపు

విశాలాంధ్ర-విజయవాడ: మహిళా ఉద్యమనేత, ఆదర్శ మూర్తి అమరజీవి మోదుమూడి లలితాదేవి 25వ వర్ధంతి సభ ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఇక్కడి గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జరుగుతుంది. కృష్ణాజిల్లా కమ్యూనిస్టు పార్టీ అగ్రగణ్యులలో ఒకరైన అమరజీవి మోదుమూడి శ్రీహరిరావు సతీమణి అయిన లలితాదేవి ప్రజాసమస్యల పరిష్కారానికి జీవితాంతం కృషి చేశారు. 25వ వర్ధంతి సందర్భంగా ఆమె సేవలను గుర్తుచేసుకునేందుకు నిర్వహిస్తున్న ఈ సభకు ఉపన్యాసకులుగా సీపీఐ కేంద్ర కంట్రోల్ కమిషన్ మాజీ ఛైర్మన్ ఈడ్పుగంటి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి. దుర్గాభవాని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ తదితరులు హాజరవుతారు.

గుర్రాల లంకలో డ్రోన్ తో భూ సర్వే

విశాలాంధ్ర-పమిడిముక్కల: వైసీపీ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షణలో భాగంగా గుర్రాలంక హనుమంతపురం గ్రామాలలో సర్వే ఆఫ్ ఇండియా ద్వారా డ్రోన్‌ఫ్లై చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసీల్దార్ కె.వి శివయ్య సర్పంచ్ కె. రాంబాబు వైస్ ఎంపీపీ కే.మహేష్, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-అవనిగడ్డ : జిల్లా పంచాయతీ అధికారి ఉత్వర్వుల మేరకు అవనిగడ్డ పంచాయతీ కార్యాలయ ఉపసర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మోపిదేవి మండల విస్తీరణ అధికారి ఉపసర్పంచ్ ఎన్నిక ప్రత్యేక అధికారి ఎ అరుణకుమారి సమక్షంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ 18 వ వార్డు సభ్యులు గాజుల జయగోపాల్, 4వ వార్డు మెంబర్ కోడూరు సత్యనారాయణ పేరు ప్రతిపాదించగా, 7 వార్డు సభ్యురాలు మానేపల్లి వెంకట కనకదుర్గ బలపరచగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అరుణకుమారి కోడూరు సత్యనారాయణ చేత ప్రమాణ స్వీకారం చేయించగా, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జీవితబీమా సంస్థ ప్రతిభా అవార్డులు

రాష్ట్రస్థాయి సైన్స్‌విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థులకు నగదు బహుమతి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : లక్ష్మీపురం ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులకు జీవిత బీమా సంస్థ మచిలీపట్నం సిబి 2 బ్రాంచి మేనేజరు ఎస్ శ్రీనివాసరావు శుక్రవారం ప్రతిభ అవార్డులను అందచేసారు. ఈ సంవత్సరం నెల్లూరులోని శ్రీహరికోటలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ విజ్ఞాన ప్రదర్శనకు హాజరైన విద్యార్థినీలు శీతాల కావ్య, కెశిరెడ్డి రమాదేవిలను అభినందిస్తూ వెయ్యిరూపాయలు నగదు బహుమతిని ఎబిఎం ఎస్ అగస్టీన్‌తో కలసి బహుకరించారు. 6 నుండి 10వ తరగతి వరకూ విద్యార్థులను ఎంపిక చేసి మెమోంటో, ప్రశంసాపత్రం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బి మహేశ్వరరావు, ఎల్ఐసి అభివృద్ధి అధికారి పి నాగరాజు, క్లియా ఏజెంట్‌లు యుపిఆర్ విఠల్, సిహెచ్‌వి మల్లిఖార్జునరావు, ఎజెంట్‌లు పులగం కేశవులు, గుగ్గిల అంజిబాబు, తమ్ము ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటిక వివాదం పరిష్కరించండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : స్మశానవాటిక వివాదం పరిక్షరించి న్యాయం చేయాలంటూ గ్రామ మహిళలు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు వినతిపత్రం అందించారు. శుక్రవారం సింహాద్రి రమేష్ బాబు కార్యాలయంలో నాగాయలంక మండలం బర్రెంకుల గ్రామానికి చెందిన మహిళలు ఎం.ఎల్.ఎ ని కలిసి గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో స్మశానవాటిక విషయంలో జరుగుతున్న వివాదాన్ని వివరించి, పూర్తి స్థాయిలో విచారించి సమస్యను పరిక్షరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు.

బైకు దొంగల అరెస్టు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక 2టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని మోటారు సైకిల్‌ను దొంగలించే దొంగల అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3 బైకులను రికవరీ చేసినట్లు 2టౌన్ సిఐ తులసీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ బంటుమిల్లి రోడ్‌లో గత నెల 29వ తేదిన ఇంటిముందు పార్కింగ్ చేసిన బైకు దొంగలించినట్లు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తమ సిబ్బంది పి.ప్రకాశరావు, బాలకృష్ణలు సిసి కెమెరాల అదారంగా మోటారు సైకిల్ దొంగలు బాలసాని కిరణ్, రాయల బాలరాజు. బలసాని వంశీలను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి 3 బైకులను రికవరీ చేసినట్లు తెలిపారు.

కృష్ణా యూనివర్సిటీలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : యూనివర్సిటీలో ఎం.సీ.ఎ విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు శుక్ర వారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉపకులపతి కే. రామమోహనరావు మాట్లాడుతూ యూనివర్సిటీలో ఎంసీఎ సీట్స్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ప్రణాళికా బద్దంగా విద్యను కొనసాగించాలన్నారు. కష్టించి పనిచేస్తే ఏది అసాధ్యం కాదన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగధిపతి ఆర్ కిరణ్‌కుమార్, యూనివర్సిటీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ వై. కే.సుందర కృష్ణ, డాక్టర్ విజయ కుమారి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. రామిరెడ్డి, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాబు రెడ్డి, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ రామ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలవరానికి నిధులు తీసుకురాలేని దద్దమ్మలు : కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- తెలుగు ప్రజల యొక్క జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ అని ,ఆ ప్రాజెక్ట్‌కు కేంద్ర బడ్జెట్ లో నిదులు కేటాయించు కోకపోవడం వైసిపి ఎంపిలు దద్దమ్మల్లా చూస్తున్నారని పెడన నియోజ కవర్గ టిడిపి ఇంచార్జ్, రాష్ట్ర టిడిపి కార్య నిర్వహక కార్యదర్శి కాగిత కృష్ణప్రసాద్ విమర్శించారు. రాష్ట్ర టిడిపి చేపట్టిన ఇదేం కర్మం మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో బాగంగా శుక్రవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు అధ్వర్యంలో మల్లేశ్వరం టిడిపి పార్టీ కార్యాలయం నుండి బంటుమిల్లి పురవీధులలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యతిధులుగా కాగిత కృష్ణప్రసాద్, ఎన్నికల పరిశీలకులు బి ఏడుకొండలు, రాష్ట్ర బిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొల్లా వెంకన్న పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరి లీలాకృష్ణ, జొన్నలగడ్డ కొండలరావు, పెడన జడ్పిటిసి సభ్యులు ఆర్జ వెంకట నగేష్, రాజులపాటి రమేష్, కూనసని చిన్న, బొర్ర ఖాసి, ఎం డి నజీర్, పెందురు కొండ, భూపతి రమేష్, తాతా రాజా, రెవు గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పోయినవి

ఘంటశాల మండలం, చినకళ్ళేపల్లి, గ్రామ కాపురస్తులైన **బంద్రవల్లి జాన్‌స్టన్ తండ్రి చినరామస్వామి** అను నేను **ది.18-01-2023న సాయంత్రం 4 గంటల** సమయంలో **10వ తరగతి మార్క్సులిస్టు, టీసి స్టడీ, కాండక్ట్ సర్టిఫికెట్లు** తీసుకొని చినకళ్ళేపల్లి నుంచి కొడాలి మీసేవ వద్దకు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా సర్టిఫికెట్లు పోయినవి. మార్గమధ్యలో ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది తెలిపిన ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయగలరు

బంద్రపల్లి జాన్‌స్టన్
సెల్ : 7780037378

IN THE HON'BLE COURT OF XV ADDL. DISTRICT JUDGE : NUZVID.
O.S.NO. 7/2020

Between :
Mokkapati Pushpavathi and others ....Petitioners
And
Mokkapati Madhusudhana Rao and others ....Defendants
To
D6 Boyapati Narendra Rao, S/o Koteswara Rao, R/o Dudavam Sivaru, Davajigudem village, Gannavaram Mandal, Krishna District.

The above named plaintiffs filed the above suit against you and others for partition of the plaint schedule property and for other reliefs and the said suit was posted to 06-02-2023 for your appearance. You have to attend at 10-30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above suit will be decided setting you exparte.

(By Order of the Court)
Ch. AJAY KUMAR Advocate,
SURYARAOPET,
VIJAYAWADA-2

మోపర్రులో టీడీపీ నిరసన

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మండలంలోని మోపర్రు గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ సెంటర్లో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉజ్జినేని అనిల్, ఉజ్జినేని చంద్రశేఖర్, వంగ రంగారావు, జూపల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మండల వీఆర్వో సంఘ అధ్యక్షుడిగా తుర్లపాటి

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండల వీఆర్వోల సంఘ అధ్యక్షులుగా తుర్లపాటి భగవంత రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘ మాజీ అధ్యక్షులు చాట్ల అజయ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా నరేంద్ర అమర్నాథ్, ఉపాధ్యక్షులుగా భూపతి ఆనందరావు, కోశాధికారిగా ఎస్.ఎం.సి. వెంకట్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం ప్రకటించింది.

బలిపశువులు కాక ముందే మేలుకోండి

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని ఎంతో తెలివిగల వ్యక్తిని, ఆయన అక్రమ సంపాదనకు మీ పేర్లు ఉపయోగించి డబ్బును దొచ్చుకుంటున్నాడని, ఈ వ్యవహారంలో ఆయన బినామీలు బలిపశువులు కాకముందే మేలుకోవాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ యువత కోసం యువగళం పాదయాత్ర వారం రోజులు 100 కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం, ఆయన ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ఓర్వలేని కొడాలి నాని లాంటి వారు పిచ్చిపట్టిన వాగుడు వాగుతునరన్నారు. వైసీపీకి చెందిన యార్లగడ్డ వెంకటరావు, దుట్టా రామచంద్రరావులు కొడాలి గూర్చి అతని ఎంత వేదవో అని మాట్లాడడం సోషల్ మీడియలో వచ్చిందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మహిళ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు యలమంచిలి సతీష్, కంచర్ల సుధాకార్, పోలాసి ఉమా, అసిలేటి నిర్మల, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాసేవలకే ప్రాధాన్యం

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఇటీవల గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని ముగ్గురు అధికారులకు ప్రజాసేవలు చేసినందుకు కలెక్టర్ రంజిత్ బాష చే పురస్కారాలు అందుకున్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ డి పద్మజ, మండల సర్వేయర్ బేతపూడి శ్యామ్ మణికుమార్ ఏపీపీ వెంకటేశ్వరరెడ్డిని స్థానిక వైసీపీ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ ఎం మహేష్ ఎంపీటీసీ జి వంశీ బొల్లా రాంబాబు చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

చేనేతలకు కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం

విశాలాంధ్ర-పెడన : కేంద్రబడ్జెట్‌లో చేనేతలకు అన్యాయం జరిగిందని చేనేత సంఘ రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెడన పట్టణంలోని సజ్జ నాగేశ్వరరావు ఇంటి వద్ద శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో చేనేత రంగానికి రూ.200 కోట్లు మాత్రమే కేటాయించిందని, ఇది పూర్తిగా చేనేత పరిశ్రమను నాశనం దిశగా బడ్జెట్ ఉందని విమర్శించారు. బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే చేనేతకు బడ్జెట్లో రూ.5 వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించిందని, కానీ ఆచరణలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు లేకపోవడం శోచనీయంగా ఉందని అన్నారు. పేరుకు మాత్రమే స్వదేశం కానీ స్వదేశీ పరిశ్రమ అయినా చేనేత పరిశ్రమ మాత్రం ధ్వంసం చేస్తుందని అన్నారు. ప్రజలందరూ చేనేత వర్గాల ప్రజలు సహకార సంఘాలు మాస్టర్ వీవర్స్ అందరూ ఈ మోసపూరిత బడ్జెట్‌ను వ్యతిరేకించాలని బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సజా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు వాసా గంగాధర్‌రావు, జిల్లా కార్యదర్శి గౌరు రాజు, పంచల రామనరసింహారావు, నందం చంద్రకళ, ఉట్ల పేరయ్య లింగం, పొన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'కళాతపస్వి'కి ఘన నాట్య నివాళులు

విశాలాంధ్ర-కూచిపూడి : వినువీధులకేగిన "విశ్వనాధునికి" నృత్య క్షేత్రమైన కూచిపూడి పిఎస్ తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠంలో శుక్రవారం నాట్యాచార్యులు, నాట్య విద్యార్థులు నాట్య నివాళులర్పించారు. ఆ కళాపీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, కళా పీఠం పర్యవేక్షకులు పి. పార్థసారథి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని, లైబ్రేరియన్ వైవి ఫణి కుమార్, సబర్నేట్ సుశీల, సిబ్బంది, ఎంపిఎ నివాళులర్పించారు.

విశ్వనాథ్ మృతి సినీపరిశ్రమకు తీరనిలోటు

విశాలాంధ్ర-కోడూరు : కళాతపస్వి కె.విశ్వనాథ్ మరణం కళామతల్లి ఒక ముద్దుబిడ్డను కొలుపోయింది అని బండే భూషయ్య కళాపీఠము వ్యవస్థపకులు బండే శేషగిరావు అన్నారు.

కౌతవరంలో అగ్రివైస్ ఛైర్మన్ నాగిరెడ్డి పర్యటన

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని కౌతవరంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అగ్రివైస్ ఛైర్మన్ ఎమ్.వి.ఎస్.నాగిరెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన జగనన్న భూరక్ష భూహక్కు సర్వే పని తీరు పై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. నాగిరెడ్డి వెంకట కృష్ణా జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ జన్ను రాఘవరావు, సలహా మండలి సభ్యుడు పెన్నుర్ల ప్రభాకరరావు, తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తానా , ఎమ్. పి. ఓ. దారం శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు. తొలుత నాగిరెడ్డి ఆధునిక టెక్నాలజీతో భూమి కొలతలు, భూ రికార్డులను పరిశీలించారు.

క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి : మల్లాది విష్ణు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. శుక్రవారం హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో క్యాన్సర్ రోగులకు జుట్టు దానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 4వ తేదీన ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన రావాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అలాగే రీజినల్ డైరెక్టర్ ఎం.గోపీచంద్ మాట్లాడుతూ ప్రపంచ దేశంలో ఇప్పటి వరకు 20లక్షల మంది క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, ఏడాదికి 8లక్షల మంది మరణిస్తున్నారన్నారు. మద్యం, సిగరేట్లు, గుట్కా పోగాకు వంటి వారు క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతోందన్నారు. మనం రోజువారి ఆహార అలవాట్లు కూడా క్యాన్సర్ కూడా కారణాలు కావచ్చన్నారు. అనంతరం క్యాన్సర్ బాధితులకు జుట్టు దానం చేసిన వారికి ముఖ్యఅతిధులు చేత ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రేడియేషన్ అంకాలజిస్ట్ వీఎస్ఎన్ రావు, సీఓఓ యువ కిషోర్, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ప్రెసిడెంట్ డాక్టర్ నాగరాజు కాజా, సెక్రటరీ సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి రహిత సమాజమే ధ్యేయం

విశాలాంధ్ర-బంటుమిల్లి : కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు కె సువర్చల, వి జయశ్రీ అన్నారు. స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం శుక్రవారం మలపరాజుగూడెంలో నిర్వహించారు. "కుష్టు వ్యాధితో పోరాడదం -కుష్టు వ్యాధిని గత చరిత్రగా మార్చేదం" అనే నినాదంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరం మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు పాలడుగు బాబురావు, మలపరాజుగూడెం సర్పంచి దుసనపూడి అవతారం, ఎంపిహెచ్ ఇఓఎంవిడివి ప్రసాద్, హెల్త్ సూపర్ వైజర్ ఎం ఏసుదాసు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీపీ పుష్పరాణి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యలయంలో వివిధ సమస్యలపై ఎంపిపి గద్దే పుష్పరాణి అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి గోళ్ళ రామకృష్ణ, ఎంపిడివో వెంకటరమణతో కలసి ఎంపిపి గద్దె పుష్పరాణి మండల పరిధిలోని గ్రామ స్థాయిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, వివిధ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

టీడీపీ అంగన్‌వాడీ నియోజవర్గ అధ్యక్షురాలిగా కొల్లి రమ్యశ్రీ

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మహిళల కోసం ఏర్పాటు చేసిన డ్వాక్రా గ్రుపుల ద్వార ఎంతమంది మహిళలు కుటుంబాలకు అసరాగా నిలిచారో అందరికి తెలిసిన విషయమే, నేడు టిడిపి అంగన్‌వ్వాడి విభాగాపు అధ్యక్షారులుగా కొల్లి రమశ్రీని, మచిలీపట్నం మహిళ కార్యనిర్వహణ కార్యదర్శిగా మాదాల సునీతలు ఏర్పాటు చేయడం అభినందనీయాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యలయంలో ఈ మేరకు వారికి నియామక పత్రాలను అందజేశారు. పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు. టిడిపి నాయకులు యలమంచిలి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

రామనపూడిలో జగనన్న ఇళ్ల నిర్మాణాలు పరిశీలన

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రూరల్ మండలంలోని రామన్నపూడి గ్రామ సచివాలయం పరిధిలోని జగనన్న హౌసింగ్ లేఅవుట్‌లో మెగా గ్రౌండింగ్ మేళాను ఎంపీడీవో వెంకటరమణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లేవల్‌లో పూర్తిచేసిన లబ్దిదారులను త్వరితగతిన ఇల్లు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

వెనిగండ్ల ఫౌండేషన్‌చే ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణ ప్రజల దాహార్తిని తీర్చుంచేందుకు వెనిగండ్ల ఫౌండేషన్ అధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాలలో మంచినీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలకు వెనిగండ్ల ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ట్యాంకర్ ద్వారా ప్రతిరోజు మంచినీటి సరఫరాను శుక్రవారం ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము పరిశీలించారు. రానున్న వేసవిలో మరిన్ని ట్యాంకర్ల ద్వారా మరిన్ని ప్రాంతాలకు వెనిగండ్ల ఫౌండేషన్ ద్వారా మంచినీరు అందిస్తామన్నారు.

అగ్ని కుల క్షత్రియుల ప్రతినిధికి శాసనమండలిలో సభ్యత్వం కల్పించాలి

విశాలాంధ్ర-పెనమలూరు : వైసీపీ ప్రభుత్వంలో అగ్నికుల క్షత్రియులకు సముచిత స్థానం లభించలేదని రానున్న రాష్ట్ర శాసన మండలి సభ్యుల ఎన్నికలలో మత్స్యకారుల నేత రాష్ట్ర అగ్నికుల అగ్నివన్నె కుల సంక్షేమ సంఘం ప్రతినిధి జుట్టు నీలకంఠంకు సభ్యత్వం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నివన్నె కుల క్షత్రియుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం విజయవాడ అయ్యప్ప నగర్ లోనీ సంఘం కాయాలయంలో ప్రతినిధుల సమావేశమును నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న వైసిపి ప్రభుత్వం అగ్నికుల క్షత్రియులను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయాలని కోరారు. అన్ని రంగాలలో అభివృద్ధిని కాంక్షించే వారిగా మాకు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీకాకుళం జిల్లా,పలాస నియోజక వర్గం మాజీ శాసన సభ్యులు స్వర్గీయ జుట్టు జన్నాయకుని సోదరులైన నీలకంఠం శ్రీకాకుళం జిల్లా అగ్నివన్ని కుల క్షత్రియుల సంక్షేమ అధ్యక్షునిగా రెండు దశాబ్దాల నుంచి పనిచేస్తున్నారు అన్నారుఅన్నారు. మత్స్యకారులు, అగ్ని కుల క్షత్రియుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాదృష్ట్యా నీలకంఠంకు శాసన మండలి లో సభ్యత్వ కలిపిస్తే ఆ యా వర్గాలవారికి న్యాయం జరిగినట్లు కాగలదని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ సమా వేశంలో నీలకంఠంతో పాటు అగ్నివన్నె కుల సంక్షేమ సంఘం క్షత్రియుల ప్రతినిధులు సైకం భాస్కరరావు, లకనం నాగాంజనేయులు, లంకే సుబ్బారావు,దాసరి సత్యానందం(బాబ్జీ), తాడి దుర్గాప్రసాద్ తది తరులు పాల్గొన్నారు.

విలువల చిత్రాల దర్శకుడు విశ్వనాథ్

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు భాష, సంప్రదాయ, కళలు, సంస్కృతుల ఉత్కృష్టతను విశ్వవ్యాపితం చేసిన విలువల చిత్రాల దర్శకుడు కాశీనాధుని విశ్వనాథ్ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. కళాతపస్వి కె విశ్వనాథ్ మృతికి పలు కళా సంస్థలు శుక్రవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదిక ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అంతర్జాతీయ చిత్రకారులు పద్మశ్రీ ఎస్.వి.రామారావు,గోళ్ళ నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్, చింతకాయల చిట్టిబాబు, డేవిడ్ రాజు, చలపతిరావు తదితరులు మాట్లాడుతూ ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలు సాధారణంగా కనిపించినప్పటికీ అసాధారణ విలువలతో గొప్ప సందేశాన్నిచ్చాయని అన్నారు. విశ్వనాథ్ మృతికి డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్త, డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, ఆంజనేయరాజు, చీదెళ్ళ నాగేశ్వరరావు, నాట్యాచార్యులు ఘంటసాల పవన్ కుమార్, ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ ఎన్ సి సుమన, ఘంటసాల సంగీత కళాశాల ప్రిన్సిపాల్, వైణిక విద్వాంసులు కె ఎస్ గోవిందరాజన్ తదితరులు సంతాపాన్ని ప్రకటించారు.

విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పెదపారుపూడి స్టేషన్ ఎస్ఐ పి. నాగ కళ్యాణి శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉంటూ, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా కష్టపడి ఇష్టపడి చదువుకుని జీవితములో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. మీరంతా బాగా చదువుకుని ప్రయోజకులు అయితే అటు మీ తల్లిదండ్రులకు, గ్రామానికి, దేశానికి కూడా మంచి సేవ చేయటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్, ఉపాధ్యాయులు వి. పద్మావతి, వి. సాంబశివరావు, ఎస్. కరుణ కుమార్, సిహెచ్. శ్రీనివాసరావు, ఎంకే. బేగ్, పి. అంబేద్కర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు త్వరితగతిన లబ్ధిదారులకు అప్పగించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు పట్టణ శివారు పీటీ కొత్తూరులో నిర్మించిన టిడ్కోగృహ సముదాయాలలో యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించి వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. తిరువూరు అశోక్‌నగర్‌లో శుక్ర వారం పార్టీ నాయకులతో కలిసి పర్యటించిన ఆయన టిడ్కోగృహ లబ్ధిదారుల నుంచి సంతకాలు సేకరించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ లబ్ధిదారుల వాటా పేరుతో బ్యాంక్‌ల నుంచి రుణాలు వసూలు చేసిన ప్రభుత్వం ఆ నిధులను ఇతర పథకాలకు మళ్ళించి, గృహ నిర్మాణాలకు సంబందించిన పనులు నిలిపి వేయడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో లబ్దిదారులు కొట్టు మిట్టాడుతున్నరని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క వేలాది రూపాయలు సొమ్ము చెల్లించిన లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంటే, మరోపక్క ప్లాట్ల కోసం తీసుకున్న రుణాలు చెల్లించాలని బ్యాంక్‌లు లబ్ధిదారులకు నోటీసులు పంపిస్తున్నాయని, తమ ఇళ్ళ ప్లాట్ లు ఎక్కడున్నాయో అర్ధంకాక, బ్యాంక్‌ల వత్తిడి తట్టుకోలేక సొంతింటి కల నెరవేరు తుందని ఆశపడిన లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని ఆయన విమర్శించారు. బాధితుల పక్షాన సీపీఐ పెద్దఎత్తున పోరుబాట పట్టిందని, అందులో భాగంగానే ఈ నెల 17 నుంచి 26 వరకు అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. సంతకాల సేకరణ, అధికారులకు విజ్ఞప్తులు, జిల్లా వ్యాప్తంగా అన్ని ముఖ్య కేంద్రాల్లో సదస్సులు, ఫిబ్రవరి 6న లబ్ధిదారులను సమీకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు, ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నామని కోటేశ్వరరావు తెలిపారు. లబ్ధిదారులతో పాటు ప్రజానీకం కూడా భారీగా తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న కాలనీల నిర్మాణానికి కూడా రూ. 5 లక్షలు మంజూరు చేసి, ఇళ్ళ నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే నాగుల్ మీరా, నగర కమిటీ కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు, పార్టీ నాయకులు ఎస్ కే సుభాని, ఎం ఉదయ్, బీ అశోక్, వెంకటేశ్వరరావు, మురళి, మస్తాన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి చెందిన ఘటన శుక్రువారం విజయవాడ గుణదల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సితారామ పురంకు చెందిన తోట వికాస్(22) ఎస్ఆర్ఐ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. ఎన్నోటెల్ హోటల్ వెనుక ఫ్లైవోర్ పై ద్విచక్రవాహంపై వెళ్తున్నాడు. బైక్ ప్రమాదవశాత్తు జారీ కిందపడిపోవడంతో వెనుక నుండి వస్తున్న ఓ ప్రైవేట్ కళాశాల బస్సు మీద నుండి వెళ్లిపోయింది. దీంతో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి గుణదల పోలీసులు చేరుకుని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

మహిళలకు రక్షణ కల్పించటంలో ప్రభుత్వం విఫలం

మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ

ఘనంగా 9, 14 డివిజన్‌ల మహిళా సమాఖ్య ప్రథమ మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ : స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా నేటికీ మహిళలకు రక్షణ కల్పించటంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, అలాంటి ప్రభుత్వాల పాలన నశించాలని మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ ధ్వజమెత్తారు. పటమటలంకలో గురువారం రాత్రి 9, 14 డివిజన్ల మహిళా సమాఖ్య ప్రథమ మహాసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో అంచెలంచలుగా మధ్య నిషేధం చేస్తానని చెప్పి, దానికి విరుద్ధంగా జగన్ బ్రాండ్ మద్యంను తీసుకువచ్చి అంచలంచెలుగా తన వ్యాపారాన్ని పెంచు కుంటున్నారని విమర్శించారు. ఆ మద్యం అమ్మకాలతో వచ్చిన రాబడితో రాబోయే ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు కోసం వెనకేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఆర్థిక వ్యవస్థలో అధికంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, వంట గ్యాస్ ధరలతో బాధపడుతూ ఇంటి అద్దెలు కట్టలేని పరిస్థితిలో ఉన్న సామాన్య మధ్య తరగతి ప్రజల సొంత ఇంటికల నేటికి నెరవేరలేదని, గతంలో చంద్రబాబు నిర్మించిన టిడ్కో ఇళ్లు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి గృహప్రవేశాలకు నోచుకోకుండా శిథిలావస్థకు చేరుతున్నాయని చెప్పారు. మరోపక్క లబ్ధిదారులకు అందని గృహాలకు బ్యాంకు వారు టిడ్కో గృహాల రుణాల మీద వడ్డీలు కట్టాలని ఒత్తిడి చేస్తూ వారిని ఒత్తిడికి గురి చేస్తున్నారు. వెంటనే ఆ గృహాలను మరమ్మతులు చేసి కరెంటు, నీటి వసతులు కల్పించి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. ఈ మహాసభలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక సమస్యలపై చర్చించారు. మహిళా సమాఖ్య బాధ్యత మహిళలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ మహిళల రక్షణ కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ వారికి ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని తెలిపారు. ఈ మహాసభకు మహిళా సమాఖ్య నగర నాయకురాలు లంక నాగమణి అధ్యక్షత వహించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. 9, 14 డివిజన్ల అధ్యక్షులుగా నడకుదుటి ఉమామహేశ్వరి, కార్యదర్శిగా లంక శ్యామల, కమిటీ సభ్యులుగా బొమ్మిడి రమాదేవి, కెల్లా రవణమ్మ, టెంకల లక్ష్మి, గుడి కందుల మల్లేశ్వరి, కొవ్వూరి శ్రీలత, నడకుదుటి విజయలక్ష్మి, వల్లి సత్యవతి ఎన్నుకున్నారు. నగర కార్యవర్గ సభ్యురాలు దుగ్గిరాల సీతారావమ్మ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు దోనేపూడి సూరిబాబు, 9, 14 డివిజన్ల కార్యదర్శి లంక ప్రసాద్, సీనియర్ నాయకులు వై వెంకటేశ్వర్లు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల, కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన పీఓ

విశాలాంధ్ర-ఎ కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండల కేంద్రమైన ఏ కొండూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కళాశాలను శుక్రవారం సమగ్ర శిక్ష ఏపీసి జీ మహేశ్వరరావు సీఎంఓ టి రాంబాబు జి సి డి ఓ శ్రీమతి శాంతి ఎంఈఓ ఎం రాజశేఖర్ లు పాఠశాల కళాశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నేడు పేజ్ 2 పనులను పరిశీలించి త్వరితగతిన నాడు నేడు పనులు పూర్తి చేయాల్సిందిగా ఎస్ ఓ ను ఏ.ఈ లను ఆదేశించారు అలానే పదో తరగతి చదువుతున్న బాలికలను విద్యా నైపుణ్యతను పరిశీలించి ఏప్రిల్ లో జరగనున్న పదో తరగతి పరీక్షలలో బాలికలు అందరు ఉత్తీర్ణత సాధించేందుకు టీచింగ్ స్టాఫ్ కృషి చేయాలని ఆయన అన్నారు అదేవిధంగా ఎనిమిదవ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో ఇచ్చిన ట్యాబుల పనితీరును ఆయన పరిశీలించి బాలికలను ట్యాబుల పనితీరును ఎల ఉందనీ బాలికలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థినులు కూడా ట్యాబ్లు పనితీరు చాలా బాగుందని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీఎస్ఓ షేక్ మీరు ఉన్నిశా. నాగ పండు స్వామి పాల్గొన్నారు.

టిడ్కో జగనన్న ఇళ్ల లబ్ధిదారుల ఆవేదన పట్టదా?

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్) : టిడ్కో జగనన్న ఇళ్ల లబ్ధిదారులు ఆవేదన ఈ ప్రభుత్వానిక పట్టదా అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ ప్రశ్నించారు. సీపీఐ 58 వ డివిజన్ సింగ్ నగర్ వడ్డెర కాలనీ వద్ద నగర కార్యవర్గ సభ్యులు కె వి భాస్కరరావు ఆధ్వర్యంలో టిడ్కో జగనన్న లబ్ధిదారుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా శంకర్ మాట్లడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో జగనన్న ఇళ్ల లబ్ధిదారులను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.ఈ రోజు సెంట్రల్ నియోజకవర్గం సింగ్ నగర్ వడ్డెర కాలనీలో టిడ్కో జగనన్న లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని, పట్టాలు ఇవి..ఇళ్లు ఏవి? అనే లబ్ధి దారుల ఆవేదన తేటతెల్లమైందన్నారు.అప్పులు చేసి డబ్బులు డిపాజిట్ చేశామని, వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు బాధని వ్యక్తపరుస్తు న్నారని తెలిపారు. వేముల సైదమ్మకు ఇచ్చిన లబ్ధి పత్రంలో ఇంటికి ఆరు లక్షలు లబ్ధి పొందినట్లు గా వుందని ఆమెకు ఎలాంటి స్థలము ఇవ్వలేదని, ఇళ్లు ఇవ్వలేదని, ఆరు లక్షలు డబ్బులు ఇవ్వకుండానే పత్రంలో వుందని నిరాశతో సైదమ్మ వుందన్నారు. ఈ ప్రాంతంలో ఇలాంటి బాధితులు అనేక మంది ఉన్నారని తెలిపారు.ఎమ్మెల్యే మల్లాది విష్ణు గడప గడపకు వెళ్లి ఏం చేస్తున్నట్లు ?లబ్ధి దారులను వంచించటం కాదా ? మోసం చేయటం కాదా ?అని ప్రశ్నించారు. జగనన్న ఇళ్లు అనగానే పెళ్ళిళ్ళలో పురోహితుడు చూపించే అరుంధతి నక్షత్రం మాదిరిగా వుందని ప్రభుత్వాన్ని ఏద్దేవా చేశారు. లబ్ధిదారులు అందరూ ఎమ్మెల్యే విష్ణుని నిలదీయాలని హితవు పలికారు.నగర కార్యవర్గ సభ్యులు కె వి భాస్కరరావు మాట్లాడుతూ టిడ్కో జగనన్న ఇళ్ల మంజూరు చేయాలని, జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం కోసం ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 22 వ తేదీన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎస్ లక్ష్మీ నారాయణ, సి హెచ్ గురవయ్య, యం గురునాధం, పి నాగరాజు, వి కన్నాంబ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలం కొండపర్వలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని తీవ్రగాయాలతో ఆసుపత్రి పాలయ్యింది. శుక్రవారం ఉదయం పాఠశాల ప్రాంగణం నుంచి 8వ తరగతి చదువుతున్న బి.శిరీష అనే బాలికను ప్రిన్సిపల్ బీఎస్.స్వర్ణలత సిబ్బందితో కలసి విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. సమాచారం తెలుసుకుని అక్కడికి చేరుకున్న బాలిక తల్లిదండ్రులు, పాత్రికేయులు గాయాల విషయమై విచారించగా, అసెంబ్లీ జరిగే సమయంలో కడుపునొప్పి తాళలేక మొదటి ఫ్లోర్‌కు వెళ్లిపోయిందని, అక్కడి నుంచి ప్రమాదవశాత్తు జారిపడటంతో గుర్తించి, వైద్యసేవలకు తరలించామని తెలిపారు. గాయాలు తీవ్రత దృష్ట్యా వైద్యులు నూజివీడు ప్రాంతీయ వైద్యశాలకు తరలించాలని సూచించటంతో తరలించినట్లు వివరించారు.

50వ రోజుకు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రాన్ని వీరులపాడు లోని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 50వ రోజు రిలే నిరాహార దీక్షలో వీరులపాడు గ్రామస్తులు రూపన రాజేశ్వరి,రూపన లక్ష్మి, ఉప్పుతల కొండమ్మ, అద్దంకి గోపమ్మ, అద్దంకి లక్ష్మి శుక్రవారం పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు తమ నిరసనను రోజు రోజుకి ఉధృతం చేస్తామని తెలిపారు.

చంద్రబాబును కలిసిన ఎం.ఎస్ బేగ్



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబను టీడీపీ మైనారిటీ నాయకులు ఎం.ఎస్ బేగ్ శుక్రవారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో నెలకొన్న తాజా పరిస్థితులపై చంద్రబాబు ఆరా తీశారు. బదుడే బదుడు,ఇదేం కర్మ రాష్ట్రానికి బూత్ ఓటర్ వెరిఫికేషన్, స్థానిక సమస్యలపై టిడిపి స్పందిస్తున్న తీరు డివిజన్ నాయకుల పనితీరుపై బేగ్ ను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం నారా లోకేష్ చేపడుతున్నటువంటి యువగళం పాదయాత్రను నియోజకవర్గంలోని అన్ని వర్గల ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రజల్లో ఉన్నటువంటి సమస్యలను యువగళం లో తెలిపి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని చంద్రబాబు బేగ్ కు సూచించారు.

రోడ్లు వేసి ప్రమాదాలను నివారించండి: సీపీఐ

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : ఎర్రకట్ట రోడ్డు వేయాలని, గుంతలు పూడ్చి, ప్రమాదాలను నివారించాలని సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నగర కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మార్చి నెలనాటికల్ల రాష్ట్రంలో అన్ని రోడ్లు పూర్తిచేస్తామని ప్రకటన చేశారన్నారు. రాష్ట్రం అనేక ప్రాంతాల్లో ఇంకా రోడ్లు పూర్తికాక ప్రమాదాలలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన వారున్నారు. మన నగరంలో పాతబస్తీ కొత్తపేట రోడ్లు ఒకవైపు పనులు పూర్తి చేయటానికి సంవత్సరం పట్టిందని మూడు నెలలు క్రితం రెండోవైపు పనులు ప్రారంభించినా ఇంకా పూర్తి కాలేదన్నారు. ఎర్రకట్ట రోడ్లు పై గత నెలలో ఆందోళన చేశాం, ఇప్పటికీ ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టలేదన్నారు. ఇప్పుడే మేయర్ ఎర్రకట్ట రోడ్డు మార్గంలో వెళ్తున్నారు. మీకు ధైర్యం ఉంటే కారులో ఈ రోడ్డు మార్గంలో వెళ్తున్నపుడు కనీసం 20 స్పీడ్ తో వెళ్తూ బ్రేక్ మీద కాలు నొక్కకుండా వెళ్లగలరా.? అని ప్రశ్నించారు. ఈ రోడ్డు సమస్య పై సీపీఐగా రెండోసారి అందోళన చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే రోడ్లు బాగు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి రోడ్లు దిగ్బంధనం చేస్తామని హెచ్చించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడిపైడియ్య ప్రసంగించారు. నగర కార్యవర్గ సభ్యులు డి.వి.రమణబాబు, తూనం వీరయ్య, దోనేపూడి సూరిబాబు, దుగ్గిరాల సీతారావమ్మ, డివిజన్ కార్యదర్శులు ఆర్.మైకేల్, పగిడికత్తుల రాము, ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, దాసరి నారాయణరావు, బోరా రామకృష్ణ, గూడేల జనార్ధన్, శీలం సోమేశ్వరరావు, బెవర శ్రీనివాసరావు, పత్తిపాటి రాజు, గాడి రాము, సింగరాజు సాంబశివరావు, దుగ్గిరాల బాలకోటేశ్వరరావు, రాయన గురున్నాధం, అంజూరి సూరిబాబు, కె.చిన్నారావు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో జీవితం నాశనం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దగ్గరైతే జీవితం నాశనమవుతుందని కొత్తపేట పోలీసు స్టేషన్ సీఐ ఏ సుబ్రహ్మణ్యం అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు ఆధ్వర్యంలో శుక్రవారం 'యాంటీ డ్రగ్ డ్రైవ్' అంశంపై సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదన్నారు. ఈ దశలోమత్తుకు అలవాటు పడితే ఆ జీవితం చెడుబాట పడుతుందన్నారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో ఎస్ఐ షబ్బీర్‌అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వీ శేషగిరిరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు ప్రసంగించారు.

ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూపుకు అల్మక్టూమ్ ఫ్యామిలీ ఇన్వెస్ట్‌మెంట్స్ కార్యాలయం ప్రశంసలు

విశాలాంధ్ర-విజయవాడ : విద్యార్థుల ఉజ్వల భవిష్యతకు బాటలు వేస్తూ అంతర్జాతీయ వేదికపై సత్తాచాటుతున్న అగ్రగామి అబ్రాడ్ కంపెనీ ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూపను సేవలను గుర్తించి దుబాయ్ రారాజు షేక్ అల్మక్టూమ్ ఫ్యామిలీ ఇన్వెస్ట్‌మెంట్ కార్యాలయం నుంచి ప్రశంసలు అందుకుంది. ఈ మేరకు అల్మక్యూటమ్ బృందం ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూపు ఛైర్మర్ అరసవిల్లి అరవింద్‌ను తమ కార్యాలంలో అభినందించి ప్రశంసాపత్రాన్ని అందించింది.

5 నుంచి

తిరుపతమ్మ పెద్దతిరునాళ్ల

పటిష్ట ఏర్పాట్లు చేసిన అధికారులు

భారీగా తరలిరానున్న భక్తులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక పెనుగంచిప్రోలు గ్రామంలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు తిరుపతమ్మ గోపయ్యస్వామిల పెద్ద తిరునాళ్ళ జరగనుంది. 5వ తేదీన తిరుపతమ్మ ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై తిరుపతమ్మ గోపయ్యల స్వామిల కళ్యాణ వేడుక నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాన్ని దృష్టి ఉంచుకొని ఆలయ ఛైర్మన్ ఇంజం చెన్నకేశవరావు ఆధ్వర్యంలో కార్య నిర్వాహణ అధికారి జీవీడీఎస్ లీలాకుమారి పటిష్ట ఏర్పాట్లు చేశారు. తిరునాళ్ళకు తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా భక్తుల తరలిరానుండడంతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

పెనుగంచిప్రోలు ఇలవేల్పు తిరుపతమ్మ

సరిగ్గా రెండు శతబ్దాల క్రితం సాధారణంగా మొదలైన తిరుపతమ్మ గోపయ్య స్వామిల కళ్యాణ దీక్షలు గ్రామ దేవతకు పెద్దఎత్తున ఉత్సవం జరగటం జిల్లాలోనే ప్రథమం. భర్త మృతి చెందాడనే వార్త విని యోగాగ్నికి ప్రవేశం చేసిన తిరుపతాంబ అక్కడే మంగళ సూత్రాలు, పసుపుకుంకుమలతో వెలసి పెనుగంచిప్రోలు ఇలవేల్పుగా మారింది. అమ్మవారి కళ్యాణం అంగరంగా వైభవంగా జరుపుకోవటానికి ఎందరిదో విశేష కృషిఉంది.

కళ్యాణం ఇలా మొదలైంది : భద్రాచలంలో సీతారాముల కళ్యాణం చేస్తున్న తరహాలో ఉత్సవ విగ్రహాలను బయటకు తీసి వేదికపై కళ్యాణం చేయాలని 1994లో అప్పటి ధర్మకర్తల మండలి ఛైర్మన్ బండి శ్రీనివాసరరావు, అలాగే ప్రస్తుత అయ్యప్పస్వామి సేవాసమితి అధ్యక్షులు వాసిరెడ్డి బెనర్జీ, రామడుగుల నరసింహ చార్యులు ఆలోచించారు. అప్పుడు దేవస్థానంకి ఆదాయం తక్కువగా ఉండటంతో అధికారులు ముందుకు రాలేదు. అయినా అప్పటి పాత దేవాలయం ముందు చిన్న వేదికను ఏర్పాడు చేశారు. తిరుపతమ్మ గోపయ్యస్వామి ఇంటిపేరు ఉన్న కొల్లా కాకాని వంశీయుల దంపతులను ఆహ్వానించి పీటలపై కూర్చో బెట్టారు. ఇలా మొదలైన కళ్యాణం ఆదాయం పెరిగి ప్రస్తుతం ఆలయం వద్ద సుమారు లక్షమంది ప్రత్యేకంగా వీక్షిస్తున్నారు.

అమ్మదీక్షలు : అయ్యప్ప దీక్షల తరహాలో తిరుపతమ్మ మండల దీక్షలు చేపట్టాలని అప్పటి పెద్దలు మద్రేబోయిన రామాదాసు, అయ్యప్పస్వామి సేవా సమితి అధ్యక్షులు గురుస్వామి వాసిరెడ్డి బెనర్జీ, రామడుగుల నరసింహచార్యులు నిర్ణయించారు. దీక్షలకు గ్రామంలో 30 మందిని ఎంపికచేశారు. వారంతా వరుసగా మూడు సంవత్సరాలు మండల దీక్షలు కొన్నసాగించేలా ప్రమాణం చేయించ్చారు. మద్రేబోయిన రామాదాసు మొదట దీక్షతీసుకోని ఆయన గురుస్వామిగా మారి అందరికి మాలలు వేశారు. అలా మొదలైన దీక్షలు ప్రసిద్ధి చెందాయి. గుంటూరు, ప్రకాశం, కృష్ణా, ఖమ్మం, నల్గొండ జిల్లాలల్లో అమ్మవారికి ప్రత్యేకంగా దేవాలయాలు వెలిచ్చాయి. అక్కడి భక్తులు అక్కడే దీక్షలు తీసుకుంటున్నారు. తిరుపతమ్మ కళ్యాణం రోజే తిరుముడి సమర్పిస్తూ ఇపుడు 30 వేల మంది దీక్ష స్వాములు దీక్షపూని తిరుపతమ్మ సేవలో తరిస్తునారు.

నాలుగో రోజు వైభవంగా నవదిన ప్రార్థనలు

విశాలాంధ్ర-విజయవాడ: గుణదల మేరీ మహోత్సవాల నవదిన ప్రార్థనల్లో భాగంగా శుక్రవారం నాలుగో రోజు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మరియ మాత ద్వారా మన ప్రార్థన సహాయంతో ప్రభువును చేరవచ్చని ఫాదర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం రాజు ఎస్ఎస్‌సి డైరెక్టర్ తోట సునీల్ రాజు ఎడ్యుకేషన్ డెస్క్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కొలకాని మరియన్న తదితరులు పాల్గొన్నారు.

కె.విశ్వనాథ్ మృతికి ప్రజానాట్య మండలి నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ : దర్శక దిగ్గజం కె.విశ్వనాథ్ మృతికి ప్రజానాట్య మండలి విజయవాడ శాఖ నివాళులర్పించింది. ఈ మేరకు ప్రజానాట్య మండలి సభ్యులు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు చలనచిత్ర సీమలో అగ్ర దర్శకుల్లో ఒకరైనటువంటి కె విశ్వనాథ్ మరణించడం చాలా బాధాకరం అన్నారు. శంకరాభరణం లాంటి సంగీత భరమైన చిత్రాలను నిర్మించి తెలుగు చలనచిత్ర సీమను అనేక వందల రెట్లు విజయవంతంగా చేసినటువంటి దర్శకులు కె.విశ్వనాథ్ అని పేర్కొన్నారు. ఆయన మరణానికి విజయవాడ ప్రజానాట్య మండలి ప్రగాఢమైన శ్రద్ధాంజలి ఘటిస్తుందన్నారు. నివాళులర్పించిన వారిలో విజయవాడ నగర ప్రజానాట్యమండలి ఎస్ కే నజీర్ నగర ప్రజానాట్యమండలి అధ్యక్షులు గౌరవాధ్యక్షులు కేవీ భాస్కరరావు ఇన్చార్జి లంక దుర్గారావు కార్యదర్శి డి సూరిబాబు రంగారావు కాళ్ల చిన్నప్ప తదితరులు వారికి శ్రద్ధాంజలి ఘటించినవారిలో ఉన్నారు.

సీఎంపై అనుచిత వాఖ్యలు చేసిన ఏఆర్ కానిస్టేబుల్ అరెస్టు

విజయవాడ-విశాలాంధ్ర (క్రైం): రాష్ట్ర ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏఆర్ కానిస్టేబుల్ తన్నేరు వెంకటేశ్వర్లును అరెస్టుచేసి, విధుల నుండి సస్పెండ్ చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల1వ తేదిన చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గౌరవరం గ్రామం, హెచ్.పి పెట్రోల్ బంక్ సమీపంలో హైవే మొబైల్ వెహికల్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్మేడ్ రిజర్వు కానిస్టేబుల్ తన్నేరు వెంకటేశ్వర్లు, గౌరవరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో మాటల సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, వారి కుటుంబ సభ్యులపైన అనుచిత వాఖ్యలు చేస్తూ అసభ్యకర పదజాలంతో మాట్లాడాడు.

అంతేగాక కొన్ని వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చే విధంగా మాట్లాడు. సదరు వ్యక్తి ఆ దుర్భాషలను తన సెల్‌ఫోన్‌లో వీడియో చిత్రీకరించినారు. ఒక బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగి రెండు రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడటం చట్టప్రకారం నేరమని, దీనిపై వీడియో తీసిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై చిలకల్లు పోలీస్ వారు కేసు నమోదు చేశారు. పోలీస్ కానిస్టేబుల్‌ను అదుపులోనికి తీసుకుని అరెస్ట్‌చేసి రిమాండ్‌కి తరలించినారు. అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయస్థానం, జగ్గయ్యపేట ముద్దాయికి 14 రోజులు పాటు రిమాండ్ విధించింది. క్రమశిక్షణా చర్యలలో భాగంగా కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసినట్లు సీపీ తెలిపారు. ఒక బాధ్యత గల ఉద్యోగంలో ఉండి సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే ఉద్దేశంతో ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా తెలిపారు.

అక్రమంగా నిల్వ ఉంచిన స్పిరిట్ స్వాధీనం

విశాలాంధ్ర-కంచికచర్ల: స్పిరిట్‌ను స్వాధీనపరుచుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ మోకా సత్తిబాబు తెలిపారు. శుక్రవారం కంచికచర్ల ఎస్ఈబి కార్యాలయంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ మోకా సత్తిబాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జేడీ సత్తిబాబు స్వాధీనం చేసుకున్న 12 లీటర్ల స్పిరిట్ కేసుకు సంబంధించిన వివరాలను వివరించారు. ఈనెల 1వ తేదీన వీరులపాడు మండలంలోని బోడవాడలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది తనిఖీలు చేసి ఏపీ 16 టీ ఈ 5434 ట్యాంకర్‌లో అక్రమంగా దాచి ఉంచిన తొమ్మిది లీటర్లు ఎక్స్ట్రా నాచురల్ ఆల్కహాల్ (ఈయన్ఏ), మూడు లీటర్లు మెచ్యూర్డ్ మాల్ట్ స్పిరిట్ (యంయంయస్) స్వాధీనం స్వాధీనం చేసుకున్నారు. కంచికచర్ల మండలం గండేపల్లిలోని సేంతిని బయో ప్రోడక్ట్ లిమిటెడ్ కర్మాగారానికి లిక్కర్ తయారీలో ఉపయోగించే (ఈఎన్ఏ, ఎంఎంఎస్) స్పిరిట్‌ను దుర్గమయి ట్రాన్స్పోర్ట్ ద్వారా సప్లై చేయడం జరుగుతుంది. సేంతిని కర్మాగారంలోకి స్పిరిట్ తీసుకువచ్చిన తర్వాత ట్యాంకర్ అడుగు బాగాన మిగిలిపోయిన స్పిరిట్ ను ట్యాంకర్ డ్రైవర్లు చేకచక్యంగా టాంకర్ లో నుండి బయటకు తీసి సీసాలలో భద్రపరిచి అనధికరకంగా విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. రాబడిన సమాచారం మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది ప్రత్యేక నిఘా పెట్టి బోడవాడ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 12 లీటర్ల స్పిరిట్ పట్టుకున్నామని జేడి అన్నారు. దుర్గామయి ట్రాన్స్పోర్ట్ లో పనిచేస్తున్న డ్రైవర్ లు వీరులపాడు మండలం బోడవాడ గ్రామానికి చెందిన కట్టా రామారావు, తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి మండలం, పసలవాడ గ్రామానికి చెందిన వంకా నగేష్ లు ఈ నేరానికి పాల్పడినట్లు ఆయన తెలిపారు. రామారావును అదుపులోకి తీసుకున్నామని నగేష్ పరారీలో ఉన్నాడని అన్నారు. స్పిరిట్ టాంకర్లు కర్మాగారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా శుభ్రం చేసిన తర్వాత బయటకు పంపడం కర్మాగారం యొక్క విధి అని, అలా చేయకపోవడం వల్ల ట్యాంకర్ల అడుగు భాగంలో మిగిలిపోయిన స్పిరిట్ ను ఇలా బయట అమ్ముతున్నారని ఆయన అన్నారు. స్పిరిట్ సరాసరి తీసుకుంటే అది ప్రాణాంతకమై ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని, ఎవరు స్పిరిట్‌ను వినియోగించవద్దని ఆయన సూచించారు. దుర్గమయి ట్రాన్స్‌పోర్ట్‌కు నోటీసులు జారీ చేశామని, ఇందులో సింథని కర్మాగారం యొక్క నిర్లక్ష్యం ఎంతవరకు ఉందనేది విచారణలో తెలుస్తుందని, అలాంటివేమైనా ఉంటే వారికి కూడా నోటీసులు ఇస్తామని జెడి అన్నారు. ఈ సమావేశంలో జెడితో పాటు [illegible] డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ యస్. శ్రీనివాస్, సీఐ కే [illegible], ఎస్సై నాగ సత్య బాలాజీ, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ శేషు బాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామం, మైలురాయి సెంటర్ డోర్‌నెం.12/5 కాపురస్తులు **ఈపూరి జేమ్స్** గారి భార్య **ఈపూరి కనకామృతం** అనునేను, **ది.25-01-2023**వ తేదీన, గొల్లపూడి గ్రామ మైలురాయి సెంటర్ ఏరియాలో జిరాక్స్ తీయించుకొనే నిమిత్తం మా ఇంటి నుండి నా కుమారుని బైక్ పై వెళ్ళుచుండగా మార్గమధ్యలో నా దస్తావేజుల ఫైల్ కవర్ జారిపోయినది. నా ఆస్తి తాలుకు అనగా పెనమలూరు మండలం, పోరంకి గ్రామ సర్వే నెం : **78/2** ఇ దాఖలా **యు.0.46**ట్లు భూమికి సంబంధించిన నెం : **758/1968** రిజిష్టరు దస్తావేజు ఒరిజినల్స్ మరియు పూర్వపు రికార్డు కాపీలు వుండి వున్నవి. కావున ఎవరికైన దొరికిన యెడల పై తెలిపిన అడ్రస్సుకు అందజేయుగలరు. సెల్ : **8142322312, 9963493739.**

బైకులు ఢీ-నలుగురికి గాయాలు

విశాలాంధ్ర-కంచికచర్ల : మండల కేంద్రమైన కంచికచర్ల హెచ్.పీ గ్యాస్ కంపెనీ సమీపంలో కంచికచర్ల విజయవాడ రహదారిపై పై జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో రెండు బైకులు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కంచికచర్ల నుండి పరిటాల వైపు బైకుపై ఇరువురు వ్యక్తులు వెళుతుండగా హెచ్.పీ గ్యాస్ సమీపంలోకి వచ్చేసరికి పరిటాల వైపు నుంచి ఇరువురు వ్యక్తులు వస్తున్న బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఎదురుగా వెళుతున్న వాహనాన్ని తప్పించబోయి కుడి చేతి వైపుకు రావడంతో, అదే సమయంలో అటుగా వెళుతున్న బైకును బలంగా ఢీకొనడంతో రెండు బైకులు తుక్కుతుక్కయ్యాయి. రెండు బైకులు పై ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందగానే గ్రామీణ సిఐ నాగేంద్ర కుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ లో విజయవాడ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. గాయాలైన కంచికచర్లకు చెందిన అజయ్ , డోలు వాసు, నాగార్జున తిరుపతిరావు , అనే వ్యక్తిని సిఐ నాగేంద్ర కుమార్ తన పోలీస్ జీప్ లో వైద్యశాలకు తరలించారు అతివేగమే ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. నలుగురిలో ఒకరు పరిస్థితి ప్రమాదకరంగా ఉందని తెలుస్తోంది.

జగనన్న ఇళ్ల లేఔట్లలో మౌలిక వసతుల పనులు వేగవంతం

నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : జగనన్న ఇళ్ళ లేఔట్లలో మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలని నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబందిత అధికారులను ఆదేశించారు. వెదురుపావులూరు ప్రాంతంలో జరుగుతున్న జగనన్న ఇళ్ళ లే అవుట్లలో మౌలిక వసతుల పనులను కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వేగవంతం చేసి లబ్దిదారుల ఇళ్ళు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జగనన్న ఇళ్ళ లే అవుట్లలో జరుగుతున్న పనులను పరిశీలించి విద్యుత్ శాఖతో చర్చించి 24 గంటలు కరెంటు ఉండే విధంగా త్రీఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతంలోని నిరుపేదలకు సొంతింటి కలను నేరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జననన్న గృహ నిర్మాణ పథకం క్రింద అర్హులైన పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయటం జరిగిందన్నారు. లే అవుట్లలో లబ్దిదారులు గృహ నిర్మాణం చేపట్టేందుకు అవసరమగు కనీస సౌకర్యాలైన విద్యుత్, త్రాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఎక్సెల్ ప్లాంట్, ఐకానిక్ పార్కు అభివృద్ధి పనుల తక్షనం పూర్తి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని ఎక్సెల్ ప్లాంట్ల, ఐకానిక్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబందిత అధికారులను ఆదేశించారు. సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్, ఐకానిక్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సెల్ ప్లాంట్ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రవేశ ద్వారం వద్ద సెక్యూరిటీ గార్డ్ రూమ్, ప్లాంట్ ఆవరణలో జరుగుతున్న రోడ్ల పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రవేశ ద్వారంను నుండి వే్‌బ్రిడ్జి వరకు ఉన్న మార్గాన్ని బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశించారు. అదే ప్రాంతంలో జరుగుతున్న ఐకానిక్ పార్కు పనులను పరిశీలించి ప్రహరీ గోడ నిర్మాణ పనులు, పార్కు ఆవరణలో చేపట్టిన ప్లాంటేషన్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, శానిటరీ ఇనస్పెక్టర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిర్ పోర్ట్ కారిడార్ నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఎయిర్ పోర్ట్ కారిడార్ నిర్మాణ పనులను నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్ పోర్ట్ కారిడార్ నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఏవిధమైన రాజీ లేకుండా ఎప్పటికప్పుడు నాణ్యత ప్రమాణాలు స్వయంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఎప్పటికప్పుడు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం రామవరప్పాడు రింగు, ప్రసాదంపాడు వద్ద జరుగుతున్న కారిడార్ పనుల్లో నూతనంగా మోడల్ మ్యాన్ హోల్స్ ఫ్రేమ్స్‌లను ఏర్పాటు చేసి అవి ఫ్లోరింగ్ టైల్స్‌లో కలిసిపోయే విధంగా చేసే పనులను పరిశీలించి టైల్స్ పగలకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కారిడార్ నిర్మాణ పనుల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో అడిగితెలుసుకొని పలు సూచనలు చేశారు. రామవరప్పాడు రింగు నుండి నిడమానూరు జంక్షన్ వరకు 3.5 కిలోమీటర్ల మేరకు జరగాల్సిన పనులను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు, ఈఈలు ఏఎస్ఎన్.ప్రసాద్, నారాయణమూర్తి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నేటి మహిళలకు ఆశా మాల్వియా యాత్ర స్పూర్తి దాయకం

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నేటి మహిళలకు ఆశా మాల్వియా యాత్ర స్పూర్తి దాయకమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ నుంచి డిల్లీ వరకు సైకిల్‌పై సంపూర్ణ భారత యాత్ర చేస్తున్న ఆశా మాల్వియాను శుక్రవారం జేసీ మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాదికారత సందేశాన్ని వ్యాప్తి చేసేందుకు మహిళల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా సైక్లింగ్ చేస్తున్న ఆశా మాల్వియా యాత్ర మహిళల్లో చైతన్యాన్ని కలిగిస్తుందన్నారు. గతంలో పర్వతారోహకురాలిగా మాల్వియా అనేక శాఖాలను అదిరోహించాలని వీటిలో భాగంగా నేపాల్-భూటాన్-బాంగ్లాదేశ్ సరిహద్దుల్లో 20వేల 500 అడుగుల బీసీ రాయ్‌తో సహా ఎత్తైన శిఖరాలను, 19,545 అడుగుల వద్ద టెన్జింగ్ ఖాన్‌తో సహా ఎత్తైన శిఖరాలపై భారత్ జెండాను ఎగురవేసినట్లు గుర్తు చేశారు. ఆమె ఈ యాత్ర 8 రాష్ట్రాల్లో 8వేల 545 కిలో మీటర్లు ప్రయాణించి 11 నెలల్లో న్యూడిల్లీలో తన ప్రయాణాన్ని ముగించనున్నట్లు తెలిపారు. ఈ యాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి ఓ.హేమచంద్ర, జిల్లా యువజన సంక్షేమ శాఖాధికారి శ్రీనివాపావు పాల్గొన్నారు.

ప్లాటినమ్ ఎవారా నుంచి అద్భుతమైన ఆభరణాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పిజిఐ ఇండియా ద్వారా 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినం నుండి రూపొందించబడిన ప్లాటినం ఎవారా, అద్భుతంగా రూపొందించబడిన ప్లాటినం ఆభరణాల కలెక్షన్‌ను అందిస్తుంది. స్థిరంగా పొందుపరచబడిన ఈ కలెక్షన్‌లోని ప్రతి ఆభరణం స్త్రీ యొక్క అభిరుచికి కట్టుబడి ఆమెలోని ప్రతి భావాన్ని ఆలింగనం చేసుకునేంత అద్భుతమైనవి. క్యాజువల్‌వేర్, పార్టీ వేర్, వర్క్‌వేర్ లేదా ఇండియన్ వేర్ ఏద్కెనా సరే, ప్లాటినం ఎవారా యొక్క అద్భుతమైన కలెక్షన్, సందర్భానుసారంగా విభిన్న రూపాలను పూర్తి చేసే, ఎలివేట్ చేసే డిజైన్‌లను అందించడం ద్వారా మీ ఆకర్షణను ఒక మెట్టు పైకి తీసుకువెళుతుందని హామీ ఇస్తున్నది. బహుముఖ శ్రేణిలో ఆకర్షణీయమైన నెక్లెస్‌లు, ఆకట్టుకునే మణికట్టు ఆభరణాలు మొదలుకుని సంక్లిష్టంగా రూపొందించిన చెవిపోగులు, సొగసైన రింగ్‌ల వరకు అనేక రకాల డిజైన్‌లు ఉన్నాయి. కాబట్టి, ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా, మీ కోసం ప్లాటినం ఎవారా యొక్క క్యూరేటెడ్ కలెక్షన్ నుండి అద్భుతమైన ప్లాటినం ఆభరణాల శ్రేణిని మీరు ఎంచుకుని స్వీయ ప్రేమను జరుపుకోండి.

ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో హల్‌చల్

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో ఆర్థిక లావాదేవీల మధ్య రెండు కుటుంబాలకు మధ్య జరిగిన వాగ్వాదం స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో హల్‌చల్‌కు దారి తీసింది. ఈ సెంటర్‌లో పండ్ల దుకాణం నిర్వహించే పెనుగొండ సరేంద్ర, అతని భార్య తన వద్ద అప్పు తీసుకుని, ఎన్నిసార్లు అడిగినా చెల్లించటంలేదంటూ ఇదే గ్రామానికి చెందిన షేక్ బుడేసాహెబ్, అతని భార్య కరీముల్లా బేగం ఆగ్రహం వ్యక్తం చేశారు. పురుగుమందు డబ్బాతో అతని దుకాణం ముందు బైఠాయించి, అప్పు చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. ఈ సమయంలో దుకాణ యజమాని నరేంద్ర లేకపోవటంతో పోలీసులు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. తన కు చెల్లించాల్సిన మొత్తం తనకు వెంటనే చెల్లించాలంటూ వారు ఇరువురూ భీష్మించుకు కూర్చుండటంతో కొద్దిసేపు ప్రధాన సెంటర్‌లో హడావిడి నెలకొంది. చివరికి బుడేసాహెబ్ న్యాయం కోరుతూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లటంతో సమస్య సద్దుమణిగింది. ఈ విషయమై నరేంద్ర మాట్లాడుతూ, తాను బకాయి ఉన్న మాట వాస్తవమేనని, అధిక వడ్డీతో పెద్దమొత్తం బకాయి ఉందని పేర్కొంటూ, ఒకేసారి ఇది మొత్తం చెల్లించాలంటూ తనను బెదిరిస్తూ, తన పరువు తీసేందుకు ఇలా వ్యవహరించారని వాపోయారు.

మత్స్య సంపదకు మార్కెట్ సౌకర్యం, వినియోగదారులకు తాజా ఉత్పత్తులు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మత్స్య సంపదకు మార్కెట్ సౌకర్యం, వినియోగదారులకు తాజా ఉత్పత్తులను అందించి మత్స్య కారులకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. ప్రధాన మంత్రి మత్స్య యోజన పథకంలో భాగంగా జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.13లక్షల విలువైన లైవ్ ఫిష్ వెహికల్ వాహనాన్ని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద కలెక్టర్ లబ్ధిదారునికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్య కారులు, మత్స్యకార సంఘాలు మత్స్య సంపదను విక్రయించుకునేందుకు మొబైల్ వాహనాలు ఉపయోగపడతాయన్నారు. మత్స్య కారుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కారులు ఆయా పథకాలను సద్వినియోగం చేసుకుని సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టి సాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ డీడీ ఎ.నాగరాజు, మత్స్య సంఘాల డైరెక్టర్ ఎస్.కాళీకారావు, ఫిషరీస్ డెవల్మెంట్ అధికారులు పీ.అఖిల, కే.నాగభద్రరావు పాల్గొన్నారు.

యువత నాయకత్వ లక్షణలు పెంపొందించుకుని సమాజంలో మార్పు తీసుకురావాలి

యువత నాయకత్వ లక్షణలు పెంపొందించుకుని సమాజంలో మార్పు తీసుకురావటం ద్వారా దేశ పటిష్టత సాధ్యపడుతుందని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. స్థానిక సిద్దార్థ నగరలోని కేవీఎస్ఆర్ సిద్దార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మా సూటికల్స్ సైన్సెస్ కళాశాల కాన్ఫరెన్సు హాలులో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సెమినార్‌కు కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణం, పటిష్టతకు యువత కీలకమన్నారు. అణుశక్తికన్నా మించిన శక్తి యువ శక్తి అని దేశ అభివృద్ధికి యువత సేవలను వినియోగంచుకోవాలన్నారు. మంచి సమాజ నిర్మాణానికి యువత భాగస్వామ్యం కావాలన్నారు. మన దేశంలో కొద్ది మంది చేతుల్లోనే సంపద కేంద్రీకృతమై ఉందని అందుకే మన దేశంలో పేదరికం, నిరుద్యోగం ప్రధాన కారణాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతు విద్యకు ప్రాధాన్యత నిస్తూ ప్రపంచ స్థాయిలో పోటీపడే విదంగా విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చానట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు పరిశోధనాత్మక కొత్త ఆలోచనలు కలిగి ఉండాలని, యువత క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ జీ.సమరం, కళాశాల కన్వీనర్ పీ.శ్యామ్‌కృష్ణ, ప్రిన్సిపాల్ ఎ.సునీత, హెచ్ఓడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి పేద విద్యార్థి జగనన్న విదేశీ విద్యా దీవెనను అందిపుచ్చుకోవాలి

ప్రతిభ, అర్హత కలిగిన ప్రతి పేద విద్యార్థి జగనన్న విదేశీ విద్యా దీవెనను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. జగన్న విద్యా దీవెన పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు అడ్మీషన్లు పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడతగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం బటన్ నొక్కి రూ.19.95కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్, ప్రజాప్రతినిదులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 17 మంది లబ్ధిదారులకు ఈ పథకం కింద రూ.కోటి 46లక్షల 43వేల 708 చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రావీణ్యత ఉండి ఉన్నత విద్యను అభ్యసించలేమన్న నిరుత్సాహం చెందే ఆలోచనకు తావులేకుండా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన పథకాన్ని ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తోందని తెలిపారు.

విదేశీ విద్యకు ఆర్థిక సహాయంతో పాటు విమాన, వీసా చార్జీలు సైతం ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాష్ట్రం నుంచి వెళ్ళిన విద్యార్థులు విదేశాల్లో నాణ్యమైన విద్యను పొంది దేశానికి, రాష్ట్రానికి ప్రతిష్టలు తీసుకురావలని సూచించారు. ఈ పథకం అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో కుటుంబ ఆదాయం రూ.8లక్షలకు పెంచటం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీలు ఎం.అరుణ్‌కుమార్, రుహుల్లా, టి.కల్పలతారెడ్డి, డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలోని జెఆర్సి- విశ్వభారతి డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో "మత్తు పదార్థాల వినియోగం - దుష్పలితాలు" అనే అంశంపై జగ్గయ్యపేట పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పలు సూచనలు చేశారు .యుక్త వయసులో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై వారి తల్లిదండ్రుల హృదయ ఘోషకు గురికాకూడదని ,బంగారు భవిష్యత్తును చేజేతుల చిద్రం చేసుకోకుండా ఉండాలని హితువు పలికారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మత్తుపదార్థాల వినియోగాన్ని నిషేధించేందుకు ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రవేశపెట్టి వచ్చే అతి కొద్ది నెలల్లో మత్తుపదార్థాల వినియోగ రహిత ఆంధ్ర రాష్ట్రంగా ఉండేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు .దేశ భవిష్యత్తు ముఖ్యంగా యువత మీదే ఆధారపడి ఉందని అటువంటి యువత దుర్వసనాలకు లోను కాకుండా మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ కె. ఎస్.రమేష్ , జై తిరుపతిరావు మరియు కళాశాల ప్రతినిధులు అబ్బులు, వి. వి. ఎల్. నారాయణరావు,ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.చివరిగా విద్యార్థుల చేత మాదకద్రవ్య రహిత ప్రతిజ్ఞ చేయించారు.

మండల కో ఆప్షన్ మెంబర్గా షేక్. అబ్దుల్ కరీం

విశాలాంధ్ర-గంపలగూడెం : మండల పరిషత్ లో ఖాళీగా ఉన్న మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక శుక్రవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. గంపలగూడెం గ్రామానికి చెందిన షేక్. అబ్దుల్ కరీం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రీ సైడింగ్ అధికారి కె చక్రవర్తి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎర్రమల .పిచ్చిరెడ్డి ,మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలి

వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-తిరువూరు: గ్రామీణ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో వెలుగు మిత్రులు మండల మహిళా సమాఖ్యలు సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ డీపీఎం శ్రీనివాసరావు కోరారు. తిరువూరు వెలుగు కార్యాలయంలో శుక్రవారం వెలుగు మిత్రులు, మండల సమాఖ్యల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయాధారిత, స్వయం ఉపాధి పథకాల ద్వారా అదనపు ఆదాయ వనరులు సమకూర్చుకోవచ్చునని, ప్రతి వెలుగు మిత్ర తమ పరిధిలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి, ఆయా పథకాలను విజయవంతం చేయాలని సూచించారు. గ్రామ సమాఖ్యల విధులు, వెలుగు మిత్రల బాధ్యతలను వివరించారు. ఫైనాన్స్ డిపిఎం శోభన్ బాబు, స్త్రీ నిధి ఏటీఎం శ్యామల, తిరువూరు మండల వెలుగు ఏపిఎం నంద్రు గురవయ్య, గంపలగూడెం, విస్సన్నపేట, ఏ కొండూరు మండలాల మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ

విశాలాంధ్ర-తిరువూరు: సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని తిరువూరు నగర పంచాయతీ కమిషనర్ డి బాలకృష్ణ సూచించారు. శుక్రవారం తిరువూరులోని 3వ సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రతిరోజు ప్రజల నుంచి వచ్చే అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను తెలిపే బోర్డును స్పష్టంగా ప్రదర్శించాలని, పన్నుల వసూలు వేగవంతం చేయాలని కోరారు.

"చెరగని లిపి" కవిత్వ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-పమిడిముక్కల: తాడంకి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సిహెచ్ రవికుమార్ రచించిన"చెరగని లిపి"పుస్తకావిష్కరణ జిల్లా విద్యాశాఖ అధికారి తాహేరా సుల్తానా శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కవిత్వం తరతరాలుగా జీవం తో వుంటుందన్నారు.అనంతరం రవికుమార్ ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శారదాకాంత మండవ శ్రీనివాస్ కె.ప్రసాద్ డి.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర చలనచిత్ర, టి.వి.నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన పోసాని కృష్ణ మురళి

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చలనచిత్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర టి.వి. అండ్ నాటక రంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణ మురళి అన్నారు. విజయవాడ ఆర్టీసీ కాంప్లెక్స్ లో 4వ అంతస్తులో గల ఆంధ్ర ప్రదేశ్ చలన చిత్ర, టి.వి., నాటక రంగ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ గా పోసాని కృష్ణ మురళి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోని చలన చిత్ర పరిశ్రమపై పూర్తి అవగాహనా ఉందని పరిశ్రమ ఎదుర్కొంటున్న సాధక బాధకాలు తెలిసిన వ్యక్తిగా చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిశ్రమ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజల సాధక బాధకాలను పరిష్కరిస్తూ జనాల్లోంచి పుట్టిన నాయకుడు. జగన్ అంటే ఎంతో ఇష్టమన్నారు. చలన చిత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ముఖ్యంగా ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రదేశ్ లో చలన చిత్ర పరిశ్రమను విశాఖపట్నంలో అభివృద్ధి చేయాలనే ఆలోచనలకు అనుగుణంగా వారి ఆశయాల మేరకు ఈ సంస్థ చైర్మన్ గా కృషి చేస్తానని కృష్ణ మురళి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పేర్ని నాని ఏపి ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, మాజీ ఎఫ్.డి.సి. చైర్మన్ అంబికా కృష్ణ, సినీ నిర్మాత కళ్యాణ్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా సినీ పరిశ్రమలో ఇటీవల మరణించిన డైరెక్టర్లు సాగర్, కె. విశ్వనాథ్ చిత్రపటాలకు పూల మాలలు వేసి రెండు నిముషాలు మౌనం పాటించారు. సభకు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి, టి.వి. నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ టి. విజయ కుమార్ రెడ్డి సభకు అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ షేక్ షజీల, శాసనసభ్యులు మల్లాది విష్ణు, తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మి పార్వతి, చల్ల మధుసూదన్ రెడ్డి, సమాచార శాఖ అడిషినల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణ లత, జాయింట్ డైరెక్టర్ లు పి. కిరణ్ కుమార్, కస్తూరి భాయ్ తేళ్ల, చీఫ్ ఇన్ఫర్ మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూదన్, రీజనల్ ఇన్ఫర్ మేషన్ ఇంజనీర్ కృష్ణా రెడ్డి, ఎఫ్. డి. సి. జనరల్ మేనేజర్ శేష సాయి, సినీ నాటక రంగ అభివృద్ధి సంస్థ ప్రతినిధులు, పలువురు సినీ ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మొవ్వలో'మహాకవి క్షేత్రయ్య'ఆరాధన ఉత్సవం.

విశాలాంధ్ర, కూచిపూడి : మండల కేంద్రమైన మొవ్వ గ్రామంలో శుక్రవారం మహాకవి క్షేత్రయ్య ఆరాధన వేడుకలు నిర్వహించారు. సోమవారం దాకామూడు రోజులు పాటు నిర్వహించే శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా శుక్రవారం క్షేత్రయ్య ఆరాధన ఉత్సవం, నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి ఎస్ .వి. సుబ్బారావు పర్యవేక్షణలో కొనసాగిన గ్రామోత్సవ వేడుకలలో పలువురు క్షేత్రయ్య పదాలను ఆలపించారు. దేవాలయ అర్చకులు దీవి సీతారామ హనుమ,దీవి వంశీ మోహన్ ల నేతృత్వంలో వైఖానస ఆగమ శాస్త్రరీత్యా ఈ వేడుకలను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఉత్సవమూర్తులను పెండ్లి కుమార్తె ,పెండ్లి కుమారునిగా వేదమంత్రాలు మధ్య మంగళ వాయిద్యాలు నడుమ తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

గౌతమ బుద్ధుని సూక్తులే నేటి యువతకు మేల్కొలుపు

మాజీ ఉపసభాతి మండలి బుద్ధ ప్రసాద్

విశాలాంధ్ర-ఘంటసాల : గౌతమ బుద్ధుని సూక్తులు నేటి యువతకు ముందు చూపని మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన ఘంటసాల బౌద్ధ క్షేత్రం వద్ద శుక్రవారం సద్ధమ్మ ఉపోసత క్యాలెండర్ ను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ చేతులు మీదగా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువత పెడదారి పట్టటం తో పాటు శాంతి భద్రతలు పూర్తిగా లోపించేయన్నారు. విద్యార్థి దశ నుంచి మంచి స్నేహం చేస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగలన్నారు. బౌద్ధ క్షేత్రమైన ఘంటసాలలో దమ్మదజ బంతేజి ఆధ్వర్యంలో దాతలు రంగనాథ బాబు సహకారంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. ఘంటసాలను బౌద్ధ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు నిలిచిపోయన బుద్ధ విహార్ పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని మాజీ ఉపసభాపతి బుద్ధ ప్రసాద్ కోరారు.ముందుగా బోధి వృక్షం కింద విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం అనే అంశం పై అవగాహన కల్పించిన బంతిజె డిబేట్ నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఏడుగురు విద్యార్థులకు నగదు బహుమతులు అందించడంతో పాటు బౌద్ధ స్థూపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి రామకృష్ణ, తెదేపా మండల పార్టీ సెక్రటరీ పరిశే చలపతి, విశ్రాంత యుహోపిఆర్ది దాసి సీతారామ రాజు, హైస్కూలు హెచ్ఎం శ్రీరంగవల్లి, గొర్రెపాటి శ్రీను, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, హైస్కూలు, ఐటిఐ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు విరివిగా వ్యవసాయ రుణాలివ్వండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో రైతులకు విరివిగా వ్యవసాయ రుణాలు ఇవ్వాలని కలెక్టర్ పి. రంజిత్ బాషా బ్యాంకర్లను కోరారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో 2022-23 సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన రుణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) నిర్ధారణపై కలెక్టర్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో పంటల వారీగా పెరుగుతున్న ఖర్చులు, బయట వడ్డీ వ్యాపారుల నుంచి పొందే రుణాల కారణంగా రైతుల మీద పడే రుణభారాన్ని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ దృష్టిలో ఉంచుకుని బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. కౌలు రైతులకు సైతం సాధారణ రైతుల తరహాలో రుణాలు ఇవ్వాలన్నారు. పంట రుణాల రెన్యువల్ సమయంలో వడ్డీతో సహా మొత్తం సొమ్ము కట్టాలని కోరడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని, కేవలం వడ్డీ కట్టించుకుని రుణాలు రెన్యూవల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. బ్యాంకర్లు, స్వచ్ఛంద సేవా సంస్థల సలహాలు, సూచనల ఆధారంగా వివిధ పంటలకు 'స్కేల్ ఆఫ్ ఫైనాన్స్' అంచనాలు రూపొందించారు.అదేవిధంగా వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖకు చెందిన ఉమ్మడి జిల్లా అధికారులు, బ్యాంక ర్లు, కేవీకే శాస్త్రవేత్తలతో అన్ని రంగాలకు చెందిన రైతుల గురించి చర్చించారు. పంట పరిమితులతోపాటు ఆక్వా, డెయిరీ, ఉద్యాన రంగంలో రుణ పరిమితులపై ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడీసీసీ బ్యాంకు ఛైర్మెన్ తన్నీరు నాగేశ్వరరావు , నాబార్డు డీడీఎం విశాంత్ చౌసల్ కర్, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ శ్రీనివాసరావు, ఎల్డీఎం సాయిరాంతో పాటు డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్, మెప్మా పీడీ పి ఎస్ వి ప్రసాద్, వరి రైతు ప్రభాకర్, ఆయిల్ ఫామ్ రైతు బొబ్బా వీర రాఘవరావు, పలు బ్యాంకుల ప్రతినిధులు, వ్యవసాయ సంబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.